RNI REG.NO. TELTEL/2021/83468

రిపబ్లిక్ మాండుస్థాన

తెలుగు దినపత్రిక

సంపుటి: 1 | సంచిక: 1 | ప్రాంతం: ADILABAD | తేదీ: 15 JUN, 2026 | WWW.VEDASOFTWARE.IN | ధర: రూ. 5/- | పేజీ: 1

MODERN DAYS CMS E-PAPER SOFTWARE
Epaper CMS Pro Plus Plans
Silver ₹5500 / 5GB / 1Year
Gold ₹7900 / 10GB / 1Year
Platinum ₹12500 / 20GB / 1Year
COMBO PRO: WEB PORTAL + EPAPER

మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి జూపల్లి కృష్ణారావు

జూన్ 13, 2026 , ఆదిలాబాద్ : "ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సామాన్య ప్రజల ముంగిటకే తీసుకువస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

శనివారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించిన '99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై వివరించారు. సమాజంలోని ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పారదర్శక అమలుతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం, టాస్క్ సర్టిఫికెట్లను పంపిణీ చేసారు. పంచాయతీ కార్యదర్శులకు మ్యారేజీ రిజిస్టర్లను అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయ చెక్కులు, మైనార్టీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, అగ్నిమాపక శాఖకు సంబంధించిన ఎస్‌డీఆర్‌ఎఫ్ (SDRF) ఉపకరణాలను పంపిణీ చేశారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శాసనసభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

--- అత్యాశే మనిషికి శత్రువు

--- త్వరగా ధనవంతులు కావాలి . తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశే మోసగాళ్లకు బ్రహ్మాస్త్రం

--- ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థిక మోసాలు

--- వివేకం కోల్పోతే జీవితాంతం కష్టపడి కూడబెట్టిన సంపద క్షణాల

అనంతపురం, నేటి శుభోదయ : ఒకప్పుడు దొంగలు అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి సంపదను దోచుకెళ్లేవారు. నేడు మోసగాళ్లకు ఆ అవసరం లేదు. ఒక మొబైల్ ఫోన్, ఒక ఆకర్షణీయమైన ప్రకటన, కొన్ని మాయమాటలు చాలు. మనమే వారి వలలో పడుతూ, మన కష్టార్జిత సంపదను వారి చేతుల్లో పెడుతున్నాం. ఇదే నేటి ఆర్థిక మోసాల చేదు వాస్తవం. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పెట్టుబడి మోసాలు, మైక్రో ఫైనాన్స్ కుంభకోణాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, క్రిప్టో ఉచ్చులు, గోల్డ్ స్కీములు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక నేరాలు వేలాది కుటుంబాల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి.

ఇటీవల వెలుగుచూసిన అనేక పెట్టుబడి స్కాంలు, మైక్రో ఫైనాన్స్ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు ప్రజల జీవితకాల పొదుపులను కబళించాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

నిజానికి మోసగాళ్లు ముందుగా మన డబ్బును కాదు. మన ఆలోచనా విధానాన్ని దోచుకుంటారు.

--- వివేకం కంటే అత్యాశ బలంగా మారిన క్షణమే మోసం విజయవంతమవుతుంది

చదువుకున్నవారూ ఎందుకు మోసపోతున్నారు?

ఈ మోసాలకు బలవుతున్నవారిలో కేవలం అమాయకులు మాత్రమే లేరు. ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, పదవీ విరమణ చేసినవారు, సాఫ్ట్‌వేర్ నిపుణులు కూడా ఉన్నారు. ఎందుకంటే మోసగాళ్లు మన తెలివితేటలను కాదు, మన బలహీనతలను లక్ష్యంగా చేసుకుంటారు. ఎక్కువ సంపాదించాలని కోరుకోని వ్యక్తి ఉండడు. ఆ కోరికనే వారు ఆయుధంగా మార్చుకుంటారు.

--- సోషల్ మీడియా - మోసాలకు కొత్త వేదిక

ఒకప్పుడు మోసగాళ్లు ఇంటింటికీ తిరిగి విషయాలను పరిశీలించారి. అర్థం కాని చోట డబ్బు పెట్టడం అంటే కళ్లుమూసుకుని అగాధంలో అడుగు వేయడమే.

--- గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు

శ్రమ లేకుండా వచ్చిన సంపద ఎక్కువకాలం నిలవదు.

అసాధారణ లాభాలు వస్తాయని చెప్పే ప్రతి అవకాశానికి వెనుక అసాధారణ ప్రమాదాలు కూడా దాగి ఉంటాయి.

కేవలం 'అందరూ పెట్టుబడి పెడుతున్నారు' కాబట్టి మనం కూడా పెట్టడం సరైన నిర్ణయం కాదు.

"నాకు తెలిసిన వ్యక్తి చెప్పాడు" అనే కారణం ఏ పెట్టుబడికైనా భద్రతకు హామీ ఇవ్వదు.

పెట్టుబడులు పెట్టే ముందు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించడం, ప్రమాదాలను అంచనా వేయడం, వివేకంతో నిర్ణయం తీసుకోవడం అత్యంత అవసరం.

--- మన డబ్బుకు మనమే కాపలాదారు

శనగ రైతులకు రూ. 69.06 కోట్ల చెల్లింపులు పూర్తి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లాలో యాసంగి సీజన్ 2025-26 కు గాను మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు శనగ సంబంధ విక్రయించిన రైతులకు నిధుల చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జిల్లా వ్యవసాయ శాఖ నిబేధికను అనుసరించి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మొత్తం 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శనగల సేకరణ చేపట్టామన్నారు. జిల్లాలోని 5,813 మంది రైతుల నుండి క్వింటాళ్‌కు రూ. 5,875/- మద్దతు ధర చొప్పున, మొత్తం 1.18 లక్షల క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేశామని, వీటి మొత్తం విలువ రూ. 69.33 కోట్లు అని ఆయన వివరించారు.

ఈ కొనుగోళ్లకు సంబంధించి నిధులను విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడత కింద రూ. 64.12 కోట్లను మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కార్యాలయానికి విడుదల చేయగా, ఆ మొత్తాన్ని ఆర్.టి.జి.ఎస్, నెఫ్ట్ ద్వారా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన మిగిలిన బకాయిల్లో రూ. 5.19 కోట్లు నిన్న (12.06.2026 న) మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కార్యాలయానికి చేరాయని, ఈ నిధులను ఈరోజు (13.06.2026 న) రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి ఇంకా రావాల్సిన మిగిలిన రూ. 2.67 లక్షల స్వల్ప బకాయిలు సైతం త్వరలోనే విడుదలవుతాయని, అవి అందిన వెంటనే లబ్ధిదారులైన రైతులకు చెల్లింపులు జరుపుతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని శనగ రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కూటమి నాయకులే ముఖ్య అతిథులుగా బి.టి. రోడ్డుకు శంకుస్థాపన...!!

➢ నియోజవర్గంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమంలో మరో రోడ్డుకు శంకుస్థాపన...

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.తె); కూటమి విజయం కోసం కష్టపడ్డ నాయకులకు గౌరవం, గుర్తింపు రావాలనే ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ' వినూత్న ఆలోచనతో నాయకులు చే శంకుస్థాపన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.

రాజానగరం నియోజకవర్గం, దివాన్ చెరువు గ్రామం, బీజాపూరి టౌన్షిప్ నందు హైవే రోడ్డు నుండి లోపలకి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అంచనా విలువ 65 లక్షలు, బి.టి. రోడ్డు కొరకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శ, సిబ్బంది, ఎన్డీయే జనసేన, తెలుగుదేశం, బిజెపి. కూటమి నాయకులు సంయుక్తంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో జాబ్ ఫ్రాడ్ పేరుతో మోసం చేసిన మహిళ అరెస్ట్

➢ తెలంగాణ రాష్ట్రంలోనే జాబ్ ఫ్రాడ్ పేరుతో మోసం చేసిన మహిళ అరెస్ట్.
➢ గతంలో ప్రధాన నిందితులను పట్టుకున్న అరెస్ట్.
➢ "ఆదంత ఈ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" పేరిట ఆదిలాబాద్ కేంద్రంగా "జాబ్ ఫ్రాడ్".
➢ "ఆదిత్య" జిల్లా వ్యాప్తంగా మోసాలపై 20 కేసులు నమోదు.
➢ ఆదిత్యా పీ

ఆదిలాబాద్ : ఉమ్మడి ఆదిలాబాద్, పరంగల్, ఖమ్మం జిల్లాలలో ఏజెంట్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో టెలిమార్కెటింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నందల మంది అభ్యర్థులను మోసం చేసిన ముఠా సభ్యులలో ఒకర్తెని సుజాత కాకూనూర్ ను ఖరీళ్ళ పన్ టౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

జిల్లా వ్యాప్తంగా ఈ ముఠా సభ్యులపై 20 కేసులు పైగా నమోదు అయినట్లు తెలిపారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితులను ఈ సంవత్సరం జనవరి 10న అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరిగిన నిందితులో ఒకర్తెన సుజాత కాకూనూర్ ను ఖరీళ్ళ పన్ టౌన్ అరెస్టు చేయడం జరిగింది తెలిపారు.

ఈ నిందితులు 2023 సంవత్సరంలో అనంత ఈ సొల్యూషన్స్ మరియు విద్యాదాన్ ఆప్రెంటిషిప్ అనే సొసైటీ ద్వారా విద్యార్థులకు 20 స్కిల్ డబ్బులు దురుపయోగాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సి ఎస్ ఆర్ నిధులు కాజేయాలని దురుద్దేశంతో ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ఆబద్ధాలు చెప్పి నిరుద్యోగులను నమ్మబలికి నకిలీ ఉద్యోగాలను వివిధ పాఠశాలల్లో మరియు కళాశాలలో వచ్చేలా చేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.

ఈ ముఠా సభ్యులు ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల్, ఉమ్మడి పరంగల్, ఖమ్మం జిల్లాలలో ఒక్కొక్కరి వద్ద లక్ష నుండి రెండున్నర లక్షల వరకు మోసాలు చేసి దాదాపు 240 అభ్యర్థులను మోసం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ ముఠా సభ్యులకు ఏజెంట్లుగా ఉన్నటువంటి ఆదిలాబాద్ జిల్లాలో సహకరించినటువంటి వారిపై ఇదివరకే 3లు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ప్రజల ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి మాటలను నమ్మవద్దని అప్రమత్తంగా వ్యవహరించాలని డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలు రావని పరీక్షల ద్వారా ఉద్యోగాలను సాధించాలని తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసే వారిపై, ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని. నిందితులను పట్టి పరిస్థితులను బట్టి పెట్టేది లేదని హెచ్చరించారు.

మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆర్టిస్టీబ్రాండెడ్ జ్యువెలరీ షో ప్రారంభం

తెలుగుజ్యోతి, కొండాపూర్ జూన్ 12: కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆర్టిస్టీ షోలో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం వజ్రాభరణాలు జాతిరత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యంతో అందులేని హందారతనంతో కూడినవి. సగిసీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిల్యున్నా.ఈ షో యొక్క సందేశం ఆర్ట్ ఇన్ ఎవరీ జ్యువలరీ ని బలుకుస్తాయి.

ఈ ఆర్టిస్టీ షోని ఈకార్యక్రమం లో పాల్గొన్న వినియోగదారులు (శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ఆర్టిస్టీ షోలో ప్రారంభించారు.

ఈషోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండెడ్ సమూహాలం.మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు. వివాహం పార్టీ సంబరాల కోసం, ఎరా.అన్కట్ వజ్రాలతో పొదిగిన విశ్వ శ్రేణి. ప్రిష్యా జాతిరత్నాభరణాల సముదాయం ఎథిక్స్/హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు. జోల్.అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులను దోచుకుంటాయి. డివైన్.భూరిమీయ ప్రాచీన సంప్రదాయం వస్త్రం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ డైమండ్స్ కొండాపూర్లో 12 జూన్ నుండి 22 జూన్, 2026 వరకు నిర్వహించబడుతుంది.ఈఆర్టిస్టీ షోకుభాకాంక్షలు

సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు. అన్ని బంగారు, అన్కట్ రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి

మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా.తమ వినియోగదారులకు 12వ్యాయమైన వాగ్దానాలు అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువునికరి బరువు. ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ.ఆభరణాలకు జీవితకాలఉచిత నిర్వహణా. పాత బంగారు ఆభరణాలను తిరిగివిక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్కిడిపై శూన్య తగ్గింపు. వజ్రాభరణాల మార్కిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హాయిడ్ బంగారం. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన బజేజ జిఐ ధృవీకరించిన వజ్రాభరణాలు. బ్లైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్. జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ పంటి అందిస్తుంది.

మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి.

విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ & డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ నేడు 445కి పైగా షోరూములు 14 హోల్‌సేల్ యూనిట్లు. కార్యాలయాలు డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం ఆస్ట్రేలియా కెనడా యూకే యూఎస్ఏ మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 14 దేశాల్లో బలమైన రిటైల్ నెట్‌వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్క గ్లోబల్ టాప్ 5 ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్‌లో 19వ స్థానం కైవసం చేసుకుంది.